

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

21 మే,2025 బుధవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# భూ భారతి చట్టం.. రైతుల ఇంటి చుట్టం

- భూముల గట్టు పంచాయితీలకు త్వరలో పరిష్కారం..
- ఆగస్టు 15 లోపు జటిలమైన భూసమస్యలు పరిష్కరిస్తాం
- 27న రాష్ట్రవ్యాప్తంగా 6వేల మంది
- సర్వేయర్ల ఎంపిక: మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, మే 20 నవభూమి:** 'భూ భారతి చట్టం.. రైతుల ఇంటి చుట్టం' అని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రైతులు తమ భూ వివాదాల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరగకుండా ఉండేందుకే భూ భారతి చట్టాన్ని తెచ్చామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న జటిలమైన భూ సమస్యలను ఈ చట్టం ద్వారా వచ్చే ఆగస్టు 15లోపు పరిష్కరిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులే రైతుల ఇళ్ల వద్దకు వచ్చి వారికి దరఖాస్తు ఫారం అందజేస్తారని పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామాల్లో, మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పలుచోట్ల నెలకొన్న ప్రభుత్వ, అటవీ, ప్రైవేటు భూముల గట్టు పంచాయితీలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. గతంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, ఆ భూములను సాగు చేసుకుంటున్న వారసుల్లో అర్హులకు సీఎం రేవంత్‌రెడ్డి త్వరలో పట్టాలు పంపిణీ చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఎలిగేడు మండలంలో వచ్చిన 1054 భూ సమస్య దరఖాస్తుల్లో కొన్నింటిని పరిష్కరించామని, మిగతా వాటిని జూన్ 2 లోపు పరిష్కరిస్తామని అన్నారు. 2020లో నాటి సర్కారు తెచ్చిన ధరణి చట్టంలో సాదా బైనామాలకు పరిష్కారం చూపకుండానే 9.20 లక్షల దరఖాస్తులను స్వీకరించారని, ఈ అంశం ప్రస్తుతం కోర్టుల్లో ఉందని చెప్పారు.

ఆధార్ లాగా, భూములకు భూధార్ కార్డు ఇస్తామని, ఈ నంబర్‌తో ఆన్‌లైన్‌లో రైతులు తమ భూముల వివరాలు చూసుకోవచ్చని మంత్రి పొంగులేటి అన్నారు. సర్వే చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసి ఆ మ్యాపులను పాస్ బుక్‌లో జోడిస్తామన్నారు. ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా 6వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి మూడు నెలల శిక్షణ ఇస్తామని, ప్రతి మండలానికి 8 మందికి తగ్గకుండా నియమిస్తామని చెప్పారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తికమక అవుతూ సర్కారును బదనాం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అంతకుముందు హుస్నాబాద్ మినీ స్టేడియంలోని హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగిన సందర్భంగా మంత్రి రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 నుంచి అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి చట్టం అమలుకు తహసీల్దార్ స్థాయి సదస్సులు జరుగుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఈ నెలాఖరులోపు మొదటి దశలో 4.50 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు.

# ఛార్జీలపై మెట్రో తాజా నిర్ణయం

- మెట్రో ఛార్జీల విషయంలో దిగొచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ
- ప్రస్తుతం పెంచిన ఛార్జీలలో 10 శాతం రాయితీని ప్రకటిస్తూ ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయం
- 24వ తేదీ నుంచి ఈ రాయితీలు వర్తించనున్నాయని సంస్థ ప్రకటన



**హైదరాబాద్, మే 20 నవభూమి:** మెట్రో ఛార్జీల విషయంలో ఎల్ అండ్ టీ సంస్థ దిగొచ్చింది. ప్రస్తుతం పెంచిన ఛార్జీలలో 10 శాతం రాయితీని ప్రకటిస్తూ ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 24వ తేదీ నుంచి ఈ రాయితీలు వర్తించనున్నాయని సంస్థ ప్రకటించింది. కాగా.. మెట్రో కనీస ఛార్జీలు రూ.10 నుంచి రూ.12కు, గరిష్ఠ ఛార్జీలు రూ.60 నుంచి 75కు పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో సంస్థ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. గతంతో పోలిస్తే ఛార్జీలు ఎక్కువగా పెరిగిన నేపథ్యంలో ప్రయాణికుల నుంచే కాకుండా ప్రతిపక్షాలు, వామపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కూడా పెరిగిన మెట్రో ఛార్జీల విషయంలో ఆలోచించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరింది. ఈక్రమంలో ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను యాజమాన్యం సవరించింది. గత మూడు రోజులుగా పెరిగిన ఛార్జీలు అమలులోకి వచ్చాయి. తాజాగా పెరిగిన ఛార్జీల మొత్తంపై పది శాతం రాయితీ ఉంటుందని ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించడంతో.. ప్రయాణికులకు కాస్త ఊరట లభించినట్లైంది. నిత్యం హైదరాబాద్ మెట్రో ద్వారా దాదాపు 5 నుంచి ఐదున్నర లక్షల మంది ప్రయాణికులు వారి వారి గమ్యస్థానాలకు చేరుతూ ఉంటారు. దాంతో పెరిగిన ఛార్జీలు ప్రయాణికులపై అదనపు భారం



పడినట్లైంది. ఛార్జీల పెంపుపై ప్రయాణికులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎల్ అండ్ టీ సంస్థ పెరిగిన ఛార్జీలపై పునరాలోచన చేసి.. పెంచిన ఛార్జీలపై పది శాతం రాయితీ ప్రకటించింది. మెట్రో సంస్థ నిర్ణయంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో మొత్తం మూడు కారిడార్‌లో ముఖ్యంగా మియాపూర్ నుంచి ఎల్బీనగర్ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అటు నాగోల్ నుంచి రాయదుర్గం మార్గంలో కూడా విపరీతంగా రష్ ఉంటుంది. ఈ రెండు మార్గాల్లో లాభాలు ఉన్నప్పటికీ జేబీఎస్, ఎంజీబీఎస్ మార్గం మాత్రం పూర్తిగా నష్టాల బాటలో నడుస్తోంది. ఈ క్రమంలో నష్టాల నుంచి గట్టెక్కేందుకు మాత్రమే ఛార్జీల పెంపు అనివార్యమైందే తప్ప ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం, ప్రయాణికులపై అదనపు భారం వేయడం తమ ఉద్దేశం కాదని మెట్రో సంస్థ ప్రకటించింది. ప్రభుత్వ ఆదేశాలను కూడా పరగిణలోకి తీసుకుని పెరిగిన ఛార్జీలపై దాదాపు పదిశాతం రాయితీ ఇస్తూ ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ నిర్ణయం తీసుకుంది

# రాజ్‌భవన్ చోరీ కేసులో మరో మలుపు

**హైదరాబాద్, మే 20 నవభూమి:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండు సార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీని మాయ చేసి నైట్ టైంలో ఎంట్రీ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు




పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడాడ్డని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు.

ఫైళ్ల మాయంపై ఏసీపీ వివరణ తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు ప్రచారం జరిగింది.

# పలుచోట్ల భారీ వర్షం..!

**హైదరాబాద్, మే 20 నవభూమి:** తెలంగాణ వాసులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ, మధ్య తెలంగాణ ప్రాంతంలోని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మరికాసేపట్లో వర్షం కురవనున్నట్లు ఐఎండీ తెలిపింది. అలాగే, సూర్యాపేట, ఖమ్మం, భద్రాది జిల్లాల్లో వాతావరణం మేఘావృతమై ఉంటుందని.. ఈ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక సిద్దిపేట, కామారెడ్డి, సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లో భారీ ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ సాయంత్రం సమయంలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందన్నారు. అయితే నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది.

## మండల స్థాయి ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలి: ఎంఈఓ నరసింహులు




**వీపనగండ్ల మే 21నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం మంగళవారం మొదటి రోజు నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు తెలుగు, ఆంగ్లము, గణితం, పరిసరాల విజ్ఞానం నందు వృత్యంతర శిక్షణ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ బోధన విధానాలు, పాఠ్యపుస్తకాల తాత్వికత, మౌపిక సమస్యల సాధన, పట్టణం పట్టణం యొక్క వ్యూహాలు, ధారాళంగా చదవడం, లేఖనం ఎఫ్ ఎల్ ఎన్ మూల్యాంకనం కనీస అభ్యాసన సామర్థ్యాలు సాధించటం,గణితం చాలా సులభ సూత్రీకరణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగపరచుకొని వీటిని పాఠశాలలో అమలుపరచాలని సూచించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో నిరంజన్, స్వామి, శ్రీనివాసులు, సంతోష్, రామచంద్రయ్య, బాలగౌడ్,వనిత,రామకృష్ణ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి: సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడ్



**వీపనగండ్ల మే 21 నవభూమి–** సిఐటియు , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో రోడ్డుపై కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ,,, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, నాలుగు లేబర్ చట్టాలు తీసుకొచ్చి కార్మికుల కనీస హక్కులు లేకుండా చేస్తుందన్నారు అని విమర్శించారు.కనీస వేతనాలు నెలకు 21,000 వేలు ఇవ్వాలని, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసహరించుకోవాలని, సీటు ప్లస్ 50% ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని ,రైతు రుణాలు రద్దు చేయాలని, కౌలు రైతులకు రుణ సమగ్ర చట్టం చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు రోజుకు 600 రూపాయలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ ఆశన్న, బాలకృష్ణ చారి, ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ వెంకటయ్య, మీద్య శ్రీనివాసులు, సుగుణ భాయ్, రాణి, లక్ష్మి, సువర్ణ పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం

**ఎరుపాలెం, నవభూమి,మే 20 :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ సర్వీస్ శిక్షణ తరగతులు ఎరుపాలెం కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు మంగళవారం ప్రారంభించారు. ఉదయం10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఐదు రోజులు పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

# మల్లూరు హేమాచల క్షేత్రం హుండీల లెక్కింపు పూర్తి!

- 15 హుండీల ద్వారా సమకూరిన రూ10,26,410లు!!



**మంగపేట,మే 20 (నవభూమి ):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని అతి ప్రాచీన,పురాతన,చారిత్రక నేపథ్యం కలిగిన మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంకు చెందిన 15 హుండీల లెక్కింపు మణుగూరు, కొత్తగూడెం సేవా బృందం వారిచే మంగళవారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకుల నుండి యు.శేఖర్ ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణపు సత్యనారాయణ ఆద్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 15 హుండీల లెక్కింపు ద్వారా మొత్తం రూ,10,26,410 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ.ఓ సత్యనారాయణ తెలిపారు. దేవస్థానం ఆలయ ప్రాంగణంలో అధికారులు, అర్చకులు,సిబ్బంది, మణుగూరు సేవ సమితి, బృందం,పాత్రికేయుల సమక్షంలో గర్భగుడి వద్ద ఉన్న ఆరు,పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న రెండు హుండీలు, ధైత అమ్మ వారి వద్ద ఉన్న ఒక హుండీ,వేణుగోపాలస్వామివద్ద ఉన్న ఒక హుండీ,చింతామణి వద్ద ఉన్న ఒకటి,ద్వాజస్థంభం వద్ద ఉన్న రెండు హుండీలు, రమ సత్యనారాయణ స్వామి వద్ద ఒకటి, చింతామణి వద్ద ఉన్న ఒక హుండీ,మొత్తం ఎనిమిది చోట్ల ఉన్న 15 హుండీల లెక్కింపు పూర్తిస్థాయిలో జరుపగా,ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు.హుండీలో వచ్చిన బంగారం, మిశ్రమ వెండినితిరిగి మరల అందరి సమక్షంలో హుండీలో వేశారు.కాగా మార్చి 27 వతేదీ 2025 నుంచి మే 19 వతేదీ 2025 వరకు 57 రోజుల తర్వాత సదరు హుండీల లెక్కింపు జరిపినట్లు ఈ.ఓపేర్కొన్నారు.

# పట్టుదలకు.. సరస్వతీ ప్రసన్నం

- పేదింట విరిసిన విద్యాకుసుమం
- తల్లిదండ్రుల మృతితో నానమ్మ సంరక్షణలో ప్రసన్న
- మొదటిర్యాంక్ వస్తే విమానం ఎక్కిస్తానన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ప్రేరణగా తీసుకుని సాధించిన ప్రసన్న
- ఎస్వోతో కలిసి వైజాగ్‌లో 3 రోజుల పర్యటన



**మాడ్గులపల్లి మే 21నవభూమి–** పట్టుదలకు మారుపేరుగా నిలుస్తోంది పుట్టల ప్రసన్న. తల్లిదండ్రులు చిన్నతనంలోనే దూరమైనా నానమ్మ సంరక్షణలో పెరిగి దీక్షగా చదివింది. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇచ్చిన స్ఫూర్తితో హాస్టల్‌లో అదనంగా గంట పాటు చదివి అందరికంటే చివరగా నిద్రపోయేది. కృషికి తగ్గట్టుగా 600లకు 563 మార్కులు(10జీపీఏ) సాధించి నల్లగొండ జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల్లో టాపర్‌గా నిలిచింది. కలెక్టర్ అన్ని ఖర్చులు భరించి విమానంలో విహారయాత్రకు పంపించారు. విశాఖపట్నంలో పర్యటించి సోమవారం స్వగ్రామానికి తిరిగి వచ్చిన ఆమె ఆంధ్రజ్యోతితో ముచ్చటించింది. డాక్టరై పేదలకు సేవ చేస్తానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేసింది. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలకేంద్రానికి చెందిన పుట్టల గాబ్రియేల్, శైలజ దంపతులకు ఇద్ద రు సంతానం ప్రసన్న, ప్రమోద్‌లు. కూలీనాలి పను లు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. 2014 గాబ్రియేల్, 2015లో శైలజ అనారోగ్యంతో మృతి చెం దారు. అప్పటికి ప్రసన్న వయస్సు ఐదేళ్లు కాగా ప్రమోద్ వయస్సు మూడేళ్లు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే దూరంకావడంతో నానమ్మ సుశీల సంరక్షణ లో పెరిగారు. ఆమె కూలీనాలి చేస్తూ వారిని పోషిస్తోంది. తన ప్రతిభతో ప్రసన్న గురుకులలో సీటు సాధించింది. తల్లిదండ్రులు తమను బాగా చదివించాలని అనుకునేవారని నానమ్మ ద్వారా తెలుసుకున్నారు. కష్టపడి చదువుతూ ప్రతీ తరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తూ వస్తున్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు వేములపల్లిలోని రవీంద్రభారతి పాఠశాలలో, 6వ తరగతి మోడల్ స్కూల్‌లో చదివింది. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మాడ్గులపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యనభ్యసించింది. తమ్ముడు ప్రమోద్ ప్రస్తుతం 9వ తరగతి వేములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. ధైర్యాన్ని కోల్పోకుండా తల్లిదండ్రుల కలలను నెరవేర్చేందుకు చిన్నతనం నుంచి చదువులో ముందుంటున్నారు. సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి నిలపుతున్నారు.

ప్రసన్నే స్ఫూర్తి.... నానమ్మ ఒడిలో పెరిగిన ఆ ప్రసన్న తన కష్టాల ను అధిగమించి చదువుపైనే దృష్టిని కేంద్రీకరించి ఉత్తమ ఫలితాలను సాధించింది. ప్రసన్నను ఆదర్శం గా తీసుకుని గురుకులంలోని విద్యార్థినులు తాము కూడా కష్టపడి చదివి అనుకున్నది సాధిస్తామంటున్నారు. ప్రసన్న కష్టించిన తీరు మాకు ఆదర్శంగా నిలుస్తుందంటున్నారు.

**ప్రేరణ కల్పించిన కలెక్టర్ హామీ**

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా వ్యాప్తంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల సందర్శనలో భాగంగా మాడ్గులపల్లి కేజీబీవీని సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఆ సందర్భంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను విశాఖపట్టణంకు సొంత ఖర్చులతో విమానం ఎక్కించి అక్కడ అయ్యే ఖర్చులను సైతం తానే భరిస్తానని తెలిపారు. కలెక్టర్ మాటలతో ప్రసన్న ప్రేరణ పొందింది. ప్రతీ రోజూ అందరికంటే ఒక గంట ఎక్కువగా (రాత్రి 11 గంటల వరకు) చదివి నిద్రపోయేది. అందరితో పాటే ఉదయం 4.30 గంటలకే నిద్రలేచేది. ప్రతీ పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా చదవడం, అర్థం చేసుకోవడం కోసం మరింత శ్రమించింది. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో కష్టపడి చదివి పరీక్షలు రాసింది. పదవ తరగతిలో 563 మార్కులు(10జీపీఏ) సాధించి నల్లగొండ జిల్లా స్థాయి కేజీబీవీలో మొదటి ర్యాంక్ సాధించింది.

**విమానంలో విహారయాత్రకు** నల్లగొండ జిల్లా స్థాయి కేజీబీవీల్లో మొదటి ర్యాంక్ సాధించిన ప్రసన్న విషయం తెలుసుకు న్న కలెక్టర్ ఇలా త్రిపాఠి బాలికతో పాటు ఆమె విజయానికి కృషి చేసిన కేజీబీవీ ఎస్వో సునీత ను తన కార్యాలయానికి పిలిపించుకుని అభినందించారు. తాను ఇచ్చిన హామీ ప్రకారం ఉత్తమ మార్కులు సాధించిన ప్రసన్నతో పాటు ఎస్వో సునీతను సొంత ఖర్చులతో విమానంలో విశాఖపట్టణం వెళ్లేందుకుగాను విమాన టికెట్లను అం దించారు. దీంతో ప్రసన్న, సునీతలు ఈ నెల 17న విశాఖపట్టణానికి వెళ్లి మూడు రోజులపా టు అక్కడ జూ పార్క్, కైలసగిరి, రుషికొండ, స బ్‌మరైన్ బీచ్‌తోపాటు పలు అందమైన ప్రదేశాల ను తిలకించి ఆహ్లాదాన్ని పొందారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు.

డాక్టర్ అయి పేదలకు సేవచేస్తా : పుట్టల ప్రసన్న, విద్యార్థిని

కలెక్టర్ ఇచ్చిన ప్రేరణతో కష్టపడి చదివి పదవ తరగతి లో ఉత్తమ మార్కులు సాధించా. కలెక్టర్ మేడం సొంత ఖర్చులతో నన్ను, ఎస్వో మేడం సునీతను విశాఖపట్టణం పంపించారు. అక్కడ మేము పలు అందమైన ప్రదేశాలను చూశాం. తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ నాన మ్మ సంరక్షణలో పెరిగి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించా. చదువుకు పేదరికం అడ్డుకాదు. భవిష్యత్‌లో మెడిసిన్ చదివి డాక్టర్ అయి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తా.

మా విద్యార్థిని చూసి సంతోషంగా ఉంది : సునీత, మాడ్గులపల్లి కేజీబీవీ, ఎస్వో

పదవ తరగతి ఫలితాల్లో మా పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రసన్న ఉత్తమ మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సా ధించడం సంతోషంగా ఉంది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎక్కువ మార్కులు వచ్చిన వా రిని సొంత ఖర్చులతో విశాఖపట్టణం పంపిస్తానని చెప్పగా అందుకు ప్రసన్న ఎంపిక కావడం ఆనందంగా ఉంది. విశాఖపట్టణంలో పలు ప్రదేశాలను తిరిగి చూశాం. కలెక్టర్ హామీ మరెంతోమంది పేద విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది.

అన్నీ తానై చూసుకుంటున్నా : సుశీల, ప్రసన్న నానమ్మ

నా కొడుకు, కోడలు అనారోగ్యంతో చనిపోయారు. దీంతో వారి పిల్లలు ప్రసన్న, ప్రమోద్ బాగోగులు నాన్నమ్మగా అన్ని నేనే చూసుకుంటూ చదివిస్తున్నా. నా మనుమరాలు ప్రసన్న మొదటి నుంచి చదువులో ముందుంటుంది. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించడంతో కలెక్టర్ నా మనుమరాలిని విమానంలో విశాఖపట్టణానికి పంపించడం సంతోషంగా ఉంది. ప్రభుత్వం నా మనుమరాలి, మనుమడి చదువుకు సహాయ, సహకారాలు అందించాలి.

## పట్టణ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కు స్థానిక అమరవాది చెరువులో పూటిక తీయాలని వినతిపత్రం అందజేశారు.గత 15 సంవత్సరాల కిందట ఆర్కే ఓసి ఏర్పడిన నుండి ఓసి మట్టి చెరువు లోకి చేరి చెరువు లోతు సుమారుగా నాలుగు మీటర్లు తగ్గడం జరిగిందని తెలిపారు.చెరువు నీటి విస్తీర్ణం తగ్గి,రైతులు రెండు పంటలు పండించలేక చేపలు పెంపకం కొనసాగక నష్టం జరుగుతుందని వివరించారు.ఇట్టి విషయం పై గత మూడు సంవత్సరాల నుండి సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన చెరువు పూటిక తీయడం లేదని తెలిపారు.ఇట్టి విషయం పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సింగరేణి అధికారులతో చర్చించి పూటిక తీపిస్తామని హామీఇచ్చారని సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు నూనె శ్రీనివాస్,సభ్యులు ఉప్పలయ్య, రామ్మూర్తి, సదానందం, చక్రపాణీ పాల్గొన్నారు

## నిన్ననే పెళ్లి, నవ వరుడి జీవితంలో ఊహించని విషాదం

**మహబూబాబాద్-నవభూమి-** ఎవరి దిష్టి తగిలిందో ఏమో తెలీదు కానీ.. వధువు కాళ్ల పారాణి ఆరకముందే పెను విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కూతురు కట్టుకున్న కలల సౌధం పేక మేడలా కూలిపోయింది. పెళ్లి జరిగిన మరుసటి రోజే పెళ్లి కుమారుడు చనిపోయాడు. రిసెప్షన్‌కు కొన్ని గంటల ముందు వరుడు విగత జీవిలా మారాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ పెను విషాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌బాద్ జిల్లా, బయ్యారం మండలం, కోడిపుంజుల తండాకు చెందిన25 ఏళ్ల ఇస్లావత్ నరేష్, అదే ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల జాహ్నవికి పెళ్లి నిశ్చయం అయింది. నిన్న ఇద్దరికీ ఘనంగా పెళ్లి జరిగింది. ఈ రోజు రిసెప్షన్‌కు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. మరికొన్ని గంటల్లో రిసెప్షన్ మొదలవ్వనుంది. నరేష్ కరెంట్ మోటార్ ఆన్ చేస్తుండగా.. షాక్‌కు గురయ్యాడు. అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. నరేష్ చనిపోవటం జాహ్నవి తట్టుకోలేకపోయింది. కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. నరేష్ మరణంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నరేష్ పెళ్లి రిసెప్షన్ రోజే కన్నుమూయటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విధుల్లో ఉండగా తుపాకీతో కాల్చుకుని జవాన్ ఆత్మహత్య

**వరంగల్ నవభూమి-** వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్మీ జవాన్ సంపంగి నాగరాజు (28) జమ్ముకశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ మూడు రోజుల క్రితం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర ఘటనను ఆర్మీ అధికారులు గోప్యంగా ఉంచడంతో, నాగరాజు కుటుంబానికి సమాచారం ఆలస్యంగా అందింది. ఈ రోజు (మే 20, 2025) ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు, దీంతో వారు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. నాగరాజు దేశ సేవ కోసం అంకితభావంతో పనిచేసిన యువ జవాన్ కాగా. అధికారులు ఈ ఘటన వివరాలను బహిర్గతం చేయకపోవడంతో, కుటుంబ సభ్యులు సమాచార లోపంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

స్వగ్రామంలో.. సంపంగి నాగరాజు మరణం స్థానిక ప్రజల్లో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు ఆయనను కోల్పోవడంతో శోకసంద్రంలో మునిగిపోయారు. నాగరాజు తల్లిదండ్రులు, భార్య, బంధువులు ఈ దుర్ఘటనను తట్టుకోలేక దుఃఖిస్తున్నారు. ఈ ఘటన ఆర్మీ జవాన్ల మానసిక ఆరోగ్యం, వారి కుటుంబాలకు సకాలంలో సమాచారం అందించడం వంటి అంశాలపై చర్చను రేకెత్తించింది. అయితే అసలు నాగరాజు ఎందుకు సూసైడ్ చేసుకున్నాడు. సమస్య ఏంటనే విషయాలు మాత్రం తెలియాల్సి ఉంది.

# టీపీసీసీలోకి మనవారెందరో?

- త్వరలో నూతన కమిటీ ఏర్పాటుకు అధిష్ఠానం కసరత్తు
- వారంలో పార్టీ పదవులపై కీలక నిర్ణయం
- జిల్లాల వారీగా నేతల జాబితా సిద్ధం
- పాత కమిటీలో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం
- నూతన కార్యవర్గంలో ఎంతమందికి ఛాన్స్ దక్కేనో?



**యాదాద్రి మే 21నవభూమి-** కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు ముందు టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా రు. ఎన్నికల అనంతరం సీఎంగా ప్రభుత్వ బాధ్యతల్లో ఆయన బిజీగా ఉండటంతో ఏఐసీసీ అధిష్ఠానం టీపీసీసీ అధ్యక్షుడిగా మహేషకుమార్‌గౌడ్‌ను నియమించింది. అయితే ఏడాది కాలంగా పార్టీ కార్యవర్గం, అనుబంధ కమిటీలను మాత్రం నియమించలేదు. దీంతో టీపీసీసీ పదవుల కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ కమిటీలో ఉమ్మడి జిల్లా నుంచి ఎవరికి స్థానం దక్కుతుందోననే చర్చ జోరుగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నా, ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలన్నా పార్టీ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యం లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ (టీపీసీసీ) నూతన కార్యవర్గం ఏర్పాటుపై అధిష్ఠానం దృష్టిసారించింది. నూతన కమిటీ నియామకంపై ఏఐసీసీ కసరత్తు ప్రారంభించింది. గతంలో ఎన్నికల సమయం కావడంతో టీపీసీసీకి జంబో కార్యవర్గా న్ని నియమించింది. అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సీనియర్ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పింది. ఎన్నికల స్టార్ క్యాంపెయినర్‌తోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా, సభ్యులుగా పలువురు సీనియర్ నేతలకు అధిష్ఠానం అవకాశం కల్పించింది. ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నూతన కమిటీని ఎన్నుకునేందుకు అధిష్ఠానం ప్రక్రియను ప్రారంభించింది. జిల్లాల వారీగా ఎవరెవరికి పార్టీ పదవులు కట్టబెట్టాలనే అంశంపై టీపీసీసీలో తీవ్ర చర్చ సాగుతోంది. ఏఐసీసీ నేతలతో పాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి జయంతి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, ఇతర సీనియర్ నేతలు నూతన కమిటీపై కసరత్తు చేస్తున్నారు. త్వరలోనే ఏర్పడనున్న కమిటీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి పదవులు ఎవరికి దక్కుతాయోనని సీనియర్ నేతలంతా ఎదురుచూస్తున్నారు.

**పాతవారికి పదవులు దక్కేనా?**

టీపీసీసీ అధ్యక్షుడిగా ఎ.రేవంత్‌రెడ్డి ఉన్న సమయంలో జంబో కార్యవర్గం ఏర్పడింది. అయితే ఈ సారి నూతన కమిటీని ఎన్నుకునే విషయంలో అధిష్ఠానం అన్ని సమీకరణలను పరిగణనలోనికి తీసుకుంటోంది. ప్రధానంగా పార్టీలోని సీనియర్ నేతలకు పదవులు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. శాసనసభ ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లాలోని పార్టీలోని సీనియర్ నేతలైన భువనగిరి మాజీ ఎంపీ, ప్రస్తుత మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రస్తుత ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బండ్రు శోభారాణి, కొండేటి మల్లయ్య, పటేల్ రమేషరెడ్డిని నియమించింది. ప్రధాన కార్యదర్శులుగా ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధిగా, మీడియా ఇన్‌చార్జిగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, కార్యదర్శిగా ఉపేందర్‌రెడ్డి, సభ్యులుగా తంగెళ్లపల్లి రవికుమార్, తదితరులను నియమించింది. ఎస్సీ విభాగం బాధ్యతలు ప్రీతంకు అప్పగించింది. గత టీపీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి సీనియర్ నేతలకు కీలక పదవులు దక్కాయి. అందులో కొత్తగా ఏర్పడే కమిటీలో ఎంతమందికి స్థానం దక్కుతుందోనని పార్టీలో చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలలోపు పార్టీ పదవుల అప్పగింత పూర్తిచేసి, నూతన కార్యవర్గానికి సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, చైర్మన్లు ఇతర పదవులపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించనుంది. మరోవైపు పార్టీ పదవుల కోసం స్థానిక నేతలు అధిష్ఠానం పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నారు. ఎలాగైనా ఈ సారి కీలక బాధ్యతలు దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

**ప్రజాప్రతినిధులకు పార్టీ పదవులు కష్టమే?**

టీపీసీసీ కార్యవర్గంలో ఉన్న చాలా మంది ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్నారు. అయితే పదవులు ఉన్న వారికి నూతన కమిటీలో అవకాశం ఇవ్వాలా? వద్దా? అనే అంశంపై పార్టీలో చర్చ సాగుతోంది. ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారికి ఎట్టి పరిస్థితుల్లో పార్టీ పదవులు ఇవ్వకూడదనే నిబంధనను తీసుకురావాలని పార్టీ యోచిస్తోంది. ఒకవేళ పార్టీ పదవి ఇవ్వాల్సి వస్తే నామినేటెడ్ పదవులకు రాజీనామా చేయాలని కోరే అవకాశం కూడా ఉందని పార్టీలోని సీనియర్ నేతలు చెబుతున్నారు. అయితే గత టీపీసీసీలో కీలక బాధ్యతలు నిర్వహించిన బండ్రు శోభారాణి, పటేల్ రమేషరెడ్డి, బోరెడ్డి అయోధ్యరెడ్డి, ప్రీతం, తదితరులు నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతుండగా, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన వారు ఎమ్మెల్యేలు, ఎంపీగా గెలుపొందారు. ఈ నేపథ్యంలో ఈ సారి టీపీసీసీ కార్యవర్గంలో వారిని మినహాయించి సీనియర్ నేతలకు మాత్రమే అవకాశం కల్పించేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. మరి ఈ పందేరంలో ఉమ్మడి జిల్లా నుంచి ఎవరికి పదవులు దక్కుతాయో చూడాల్సిందే.

## కానరాని తునికాకు సేకరణ, ఉపాధి కోల్పోతున్న ఆదివాసీలు

**కాసిపేట, మే 21నవభూమి-** బీడీలకు ఉపయోగిం చే తునికాకు సేకరణ జిల్లాలో కనుమరుగవుతోంది. బీ డీలు తాగేవారి సంఖ్య జిల్లాలో గణనీయంగా తగ్గింది. జిల్లాలో నాలుగు అటవీ డివిజన్‌లు ఉండగా జన్నారం అటవీ డివిజన్, కవ్వాల అభయారణ్యం పులులకు ఆవా సమైంది. ఇక్కడ తునికాకు సేకరణ కాదు కదా అక్కడి నుంచి గడ్డిపోచకూడ బయటకు తీసుకపోవడానికి వీ లులేకుండా పోయింది. మిగితా మూడు డివిజన్లు చె న్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లి అటవీ డివిజన్‌లో తు నికాకు సేకరణకు టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు ఎవరు కూడ ఆసక్తి చూపకపోవడంతో ఆకుల కల్లాలు లేక గ్రా మాల్లో వెలవెల బోతున్నాయి. తునికాకు సేకరణ ఉని కికి ముప్పు వాటిల్లనుంది. వేసవిలో తునికాకు సేకర ణ ద్వారా ఉపాధిపొందే ఆదివాసీలు ఆకుసేకరణ లేక ఆర్థికంగా నష్టపోతున్నారు. వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లి అడ్డ కూలీలుగా పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపా ధి అవకాశాలను మెరుగుపరిచి ఆదివాసీలను ఆదుకో వాలని సంఘాలు కోరుతున్నాయి.

జిల్లాలో 9యూనిట్లలో ఆకుసేకరణ...

గతంలో జిల్లాలో తునికాకు సేకరణ 40 యూనిట్ల కుపైగా ఆకుసేకరణ జరిగేది కానీ మూడేళ్లుగా తునికా కు సేకరణ సరిగ్గా జరగడం లేదు. గత ఏడాది మంచి ర్యాల అటవీ డివిజన్‌లో ఆవడం, జైపూర్, మద్దికల్ యూనిట్లు నిర్వహించి 2700 స్టాండర్డ్ బ్యాగుల ఆకు సేకరణ లక్ష్యం విధిస్తే 2603 స్టాండర్డ్ బ్యాగులతోనే స రిపెట్టారు. అలాగే చెన్నూర్ అటవీ డివిజన్‌లో కన్నె



పల్లి, బద్దంపల్లి, మైలారం, నీల్వాయి యూనిట్లకు 9300 స్టాండర్డు బ్యాగుల లక్ష్యం నిర్దేశించగా 9240 స్టాండర్డ్ బ్యాగుల ఆకుసేకరణ జరిగింది. బెల్లంపల్లి అ టవీ డివిజన్ పరిధిలో నార్వాయిపేట, కుశ్నపల్లి, వేమ నపల్లి యూనిట్లకు 600వేల స్టాండర్డ్ బ్యాగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇక్కడ 7564 స్టాండర్డ్ బ్యాగులు సేకరిం చి లక్ష్యాన్ని అ?ధిగమించారు. ఈఏడాది మంచిర్యాల డి విజన్‌లో హాజీపూర్, ఆవడం యూనిట్లకు 1800 స్టాం డర్డ్ బ్యాగుల లక్ష్యాన్ని విధించారు. చెన్నూర్ డివిజన్‌లో భీమారం, కన్నెపల్లి, వెంచపల్లి, మైలారం, నీల్వాయి యూనిట్లకు 8900 లక్ష్యం నిర్దేశించారు. బెల్లంపల్లి అట వి డివిజన్ పరిధిలో కుశ్నపల్లి, వేమనపల్లి యూనిట్లకు 4400 స్టాండర్డ్ బ్యాగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ఏ డాది లక్ష్యాన్ని సాధిస్తారో వేచి చూడాల్సిందే.

ఉపాధి కోల్పోతున్న ఆదివాసీలు... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అడవులకు క్షేత్రం. ఆది వాసీలకు నిలయం. ఏ సీజన్‌లోనైన అటవీ ఉత్పత్తుల పై ఆధారపడి జీవించే ఆదివాసీలకు తునికాకు సేకరణ జిల్లాలో ప్రధాన ఆదాయ వనరు. కాని నేడు బహుళ జాతి కంపెనీలు అందుబాటులోకి రావడంతో బీడీ ఆ కులకు మార్కెట్‌లో ఆదరణ తగ్గిపోయింది.

# భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి

**సభలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి**

**అధికారులు తప్పుచేస్తే వదిలే సమస్యే లేదు**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



**మంచిర్యాల, మే 21నవభూమి–** కాంగ్రెస్ ప్రభు త్వం తీసు కువచ్చిన భూ భారతి చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని, పేదలు, భూములున్నవారికి న్యాయం జరిగేలా చర్యలు తీ సుకునే బాధ్యత అధికారులపై ఉందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమా చార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజర య్యారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, ప్రజలు, సామాన్యులకు క్షేత్ర స్థాయిలో న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచిం చారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల అనేక మంది రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, తమ సమస్యలు ఎవరికి చెప్పు కోవాలో కూడా తెలియక ఆవేదన చెందారని మంత్రి అన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి చట్టానికి రూపకల్పన చేసిందన్నారు. ధరణిలో సాదాబైనా మాల స మస్యలకు పరిష్కారం చూపలేదని, భూ భారతి చట్టంలో వాటిని పరిగణలోకి తీసుకొని పరిష్కరించేవిధంగా చట్టాన్ని రూపొం దించా మన్నారు. భూభారతిలో భాగంగా మొదట రాష్ట్రంలోని నాలుగు మం డలాలను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని సమస్యలపై దరఖాస్తులు స్వీ కరించినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో 2200ల దరఖాస్తులు రా గా, అందులో 1100ల వరకు సాదాబైనామాల సమస్యలే ఉన్నాయ న్నారు. ప్రభుత్వ స్థలాలను సాగు చేస్తున్న అర్హులకు జూన్ 2వ తేదీ న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందజేస్తామని, ఈ విషయంలో పూర్తిస్థాయిలో స ర్వే జరపాలను వేదికపై ఉన్న కలెక్టర్ కుమార్ దీపక్‌ను ఆదేశించారు. భూ భారతి చట్టంలో స్వీకరించిన దరఖాస్తు అధికారులే పరిష్కరిం చాలని, అధికారులు తప్పు చేసినట్లు తేలితే చర్యలు తీసుకునేవిధంగా చట్టంలో పొందుపర్చినట్లు చెప్పారు. భూముల రిజిస్ట్రేషన్ సమ యంలో సర్వే మ్యాప్‌ను కూడా పొందుపరిచి పాసుపుస్తకాలు జారీ చేస్తామన్నారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఎవరికి కూడా లంచం ఇవ్వవద్దని సూచించారు. ధరణిలో అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకొని అర్హులకు పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. ఈ నెలాఖరు లోపు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ ప్రారంభిస్తామని, మొదటి విడతగా 4.5 లక్షల ఇళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపా రు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ అవసరం మేరకు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సల హాదారు హర్కర వేణుగోపాల్ రావు, చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సబావత్ మోతీ లాల్, డీసీపీ ఎగ్గడి భాస్కర్‌తో పాటు చెన్నూరు నియోజక వర్గంలోని తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోగులపై దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

**రోగులపై దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు**

**ఉప్పునుంతల, మే 21నవభూమి–** రోగులపై దురుసుగా ప్రవర్తిస్తే చ ర్యలు తప్పవని జిల్లా ఆ సుపత్రుల సమన్వయక ర్త డాక్టర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సామాజిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. అనం తరం వైద్యసిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది రో గుల పట్ల సంయమనంతో మెలగాలని అన్నా రు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న, నర్సింగ్ ఆఫీసర్ ఉఫత్, నిర్మల, సందీప్, కుమారాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు కోల్పోయిన బోనస్ రూ.845కోట్లు

- మిల్లులకు సన్నధాన్యం విక్రయించడంతో ఈ పరిస్థితి
- ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించిన ధాన్యం 4శాతమే
- బోనస్ కోల్పోతున్నా, ధర తక్కువ ఇచ్చినా పట్టించుకోని వైనం
- తేమ, తాలు నిబంధనలే కారణమంటున్న రైతులు
- నెలాఖరు వరకు ధాన్యం కొనుగోళ్లకు గడువు



**నల్లగొండ మే 21నవభూమి–** సన్నధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్నా రైతులు పట్టించుకోలేదు. సన్నధాన్యం పండించడానికి పోటీపడ్డ రైతులు, విక్రయాల్లో మాత్రం ప్రభుత్వ సూచనలు పట్టించుకోకుండా, నేరుగా మిల్‌పాయింట్లు, వ్యాపారులకే విక్రయించారు. దీంతో బోనస్ కోల్పోవడమేగాక, తక్కువ ధర వచ్చినా, రైతులు వ్యాపారులకు ధాన్యం విక్రయించేందుకు మొగ్గుచూపారు. ఫలితంగా ఉమ్మడి జిల్లా రైతులు రూ.845కోట్ల బోన్‌సను కోల్పోయారు. యాసంగి సీజన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 17.57లక్షల మెట్రిక్‌టన్నుల సన్నధాన్యం దిగుబడి రాగా, అందులో కేవలం 4 శాతం మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చింది. మిగిలిన ధాన్యం మొత్తం మిల్‌పాయింట్ల వద్ద వ్యాపారులే కొనుగోలుచేశారు. ధాన్యం ముమ్మరంగా వచ్చినప్పుడు, పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం వచ్చినప్పుడు కనీస మద్దతు కంటే ధర తగ్గించినా మిల్లుల వద్ద విక్రయానికే రైతులు మొగ్గుచూపారు. ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు విక్రయించకపోవడంతో రైతులు సుమారు రూ.845కోట్ల బోన్‌సను కోల్పోయారు. కేంద్రాల వద్ద సన్నధాన్యం విక్రయించకపోవడానికి కారణాలను ప్రభుత్వం విశ్లేషించాల్సి ఉంటుందని, లేదంటే ప్రభుత్వం సన్నబియ్యాన్ని మిల్లర్ల వద్ద కొనుగోలు చేస్తే తప్ప వినియోగదారులకు పంపిణీచేయలేని పరిస్థితి ఎదుర్కోవల్సి వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సన్నధాన్యం కొనుగోళ్లలో హవా చాటిన మిల్లర్లు**

ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్‌లో దాదాపు 29.28లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనావేయగా, అందులో 17.57లక్షల మెట్రిక్‌టన్నుల సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని లెక్కలేశారు. అందులో కనీసం సగమైనా ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలుచేయాలని లక్ష్యంగా నిర్దేశించినా, క్షేత్రస్థాయిలో అందుకు తగినట్టు కొనుగోళ్లు లేవు. సన్నధాన్యం పండించిన రైతులు నేరుగా మిల్‌పాయింట్లకు, కల్లాల వద్ద వ్యాపారులకు విక్రయించేందుకే మొగ్గుచూపారు. ప్రధానంగా మిల్‌పాయింట్ల వద్ద ధాన్యం విక్రయిస్తే క్వింటాల్‌కు రూ.200 వరకు ధర తగ్గించినా, తేమ, ఇతర ప్రమాణాలను పట్టించుకోలేదని, కోతలు పూర్తయిన వెంటనే పచ్చిధాన్యాన్ని సైతం కొనుగోలు చేశారని, దీంతో తూకం కలిసొస్తుందనే కారణంతో రైతులు నేరుగా మిల్‌పాయింట్లకు, కల్లాల వద్ద వ్యాపారులకు విక్రయించారు. అదే ప్రభుత్వ కేంద్రాల వద్ద తేమశాతంతో పాటు, తాలు, మట్టిపెడ్డలు, తదితర కారణాలతో ఇబ్బందిపడాల్సి వచ్చిందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ కేంద్రాల వద్ద విక్రయిస్తే ధాన్యం ఆరబెట్టి, మళ్లీ తూర్పారపడితే తప్ప కొనుగోళ్లు జరగడం లేదు. దీంతో క్వింటాకు కనీసం 10కిలోల వరకు తూకంలో తేడావస్తుందని, పైగా 15రోజులకు పైగా కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని, మిల్లుల వద్ద, కల్లాల వద్ద విక్రయిస్తే ఈ బాధ ఉండదనేది రైతుల వాదన. పచ్చిధాన్యం కొనుగోలుచేస్తున్నారని రైతులు క్వింటాకు రూ.500 బోనస్ సైతం కోల్పోయారు. ఉమ్మడి జిల్లాలో సన్నధాన్యం కొనుగోళ్లలో కనీస లక్ష్యాన్ని సైతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు చేరుకోలేకపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు కేవలం 4శాతం మేర అంటే సుమారు 68,971 మెట్రిక్‌టన్నుల సన్నధాన్యం మాత్రమే ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలు చేయగా, మిల్‌పాయింట్ల వద్ద సుమారు 14లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. నెలాఖరు వరకు ధాన్యాన్ని కొనుగోలుచేసేందుకు ప్రభుత్వం అనుమతించినా, సన్నధాన్యం ఇప్పటికే కేంద్రాలకు రావడం దాదాపు నిలిచింది.

**నెలాఖరు వరకు కొనుగోళ్లు...**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 1,053 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సుమారు 29.19లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వరి భారీగా సాగుకావడం, దిగుబడి సైతం భారీగా రావడంతో నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లో గతవారం వరకు కేంద్రాల వద్ద ఎటుచూసినా ?ధాన్యం రాశులే కనిపించాయి. కాంటాల కోసం రైతులు, కేంద్రాల నిర్వాహకులు అవస్థలుపడాల్సిన పరిస్థితి కొనసాగింది. కలెక్టర్లు సైతం నేరుగా రంగంలోకి దిగి కాంటాలు, రవాణాపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడంతో ఈ రెండు జిల్లాల్లో పరిస్థితి కుదుటపడగా, సూర్యాపేట జిల్లాలో ఇంకా కేంద్రాల వద్ద ఒత్తిడి కొనసాగుతూనే ఉంది. కాంటాలు వేస్తున్నప్పటికీ ఆ జిల్లాలో మిల్లులు తక్కువగా ఉండడం, నల్లగొండ జిల్లాలోని మిల్లులకు ధాన్యం కేటాయించడంతో రవాణాలో జాప్యం జరుగుతుండడంతో ఈ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఒత్తిడి యథావిధిగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఈ మూడు జిల్లాల్లో కలిపి 10.80మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా కేంద్రాల వద్ద, రైతుల కల్లాల వద్ద ధాన్యం భారీగానే ఉంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నెలాఖరువరకు కేంద్రాలను కొనసాగించాల్సి ఉంటుందనే అంచనాకు వచ్చిన అధికార యంత్రాంగం ఆయా గ్రామాల్లో పరిస్థితికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను మూసివేస్తూ, ధాన్యం వస్తున్న కేంద్రాలను కొనసాగిస్తున్నారు. నెలాఖరు వరకు ఇలాగే వచ్చిన ధాన్యం వచ్చినట్టు కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

**చెల్లించాల్సిన బోనస్ పెండింగ్**

ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన సన్న ధాన్యానికి సంబంధించి బోనస్ ఇంకా రైతు ల ఖాతాల్లో జమకాలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో 68,971 మెట్రిక్‌టన్నుల సన్నధాన్యం కొనుగోలు చేయగా, అందుకుగాను రూ.34.48కోట్ల విలువైన బోనస్ రైతులకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే రైతుల ఖాతాల వివరాలు సేకరించిన పౌరసరఫరాలశాఖ ఆన్‌లైన్‌లో వాటి నమోదును కూడా పూర్తిచేసింది. తొలుత ధాన్యం బిల్లులు క్లియర్ చేస్తుండడంతో అవి కొలిక్కి వచ్చాక బోనస్ ను ప్రభుత్వం చెల్లిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ వారాంతంలోగా బోనస్ మొత్తం రైతుల ఖాతాల్లో నేరుగా జమవుతుందని వారు పేర్కొంటున్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని నిరసన ప్రదర్శన

- కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో

**సత్తుపల్లి, నవభూమి, మే 20 :** నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని మంగళవారం కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ రింగ్ సెంటర్లో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకుడు కొలికపోగు సర్వేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్స్ ను అమలు చేయడంలో చురుగ్గా వ్యవహరిస్తుందన్నారు. శ్రామిక ప్రజలపై బానిసత్వ ధోరణి ప్రదర్శిస్తూ ఉందన్నారు. ఎనిమిది పని గంటల విధానం అమల్లో ఉండాలని కనీస వేతనాలు సామాజిక భద్రత కోసం కేంద్ర కార్మిక సంఘాలు పోరాడుతున్నాయన్నారు. పని పరిస్థితులకు సంబంధించిన కార్మికుల అన్ని ప్రాథమిక హక్కులకు తీవ్రమైన సవాళ్లు ఎదురవుతున్నాయ న్నారు. కార్మిక సంఘాలు వీటిని పరిగణిస్తున్నాయ న్నారు. నూతన చట్టాలు సంపూర్ణంగా అమల్లోకి వస్తే యూనియన్ గుర్తింపు సామూహిక బేర సారాలు ఆందోళనలు




పోరాటాలు సమ్మె హక్కులతో సహా నిరసన వ్యక్తం చేసే హక్కులు కోల్పోతామన్నారు. ఏ విధమైన సామాజిక అభిప్రాయ వ్యక్తీకరణలకు అవకాశం ఉండదన్నారు. అన్ని హక్కులను లాక్కోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని వారు విమర్శించారు. దేశంలో అసమానతలు పెరుగుతున్నాయన్నారు. ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్ పెట్టుబడుదారులు బడా వ్యాపారస్తుల సంపద 70 శాతం ఉందన్నారు.